TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 57 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.20.09.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## హైదరాబాద్‌లో మహిళా సంఘాలకు మరిన్ని స్థలాలు




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: హైటెక్ సిటీలోని ఇందిరా మహిళా శక్తి బజార్ మాదిరిగానే హైదరాబాద్‌లో మరిన్ని స్థలాలను మహిళా సంఘాలకు కేటాయిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) ప్రకటించారు. శుక్రవారం హైదరాబాద్ లోని ఇందిరా మహిళా శక్తి బజార్‌లో సరస్ మేళను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, బాలల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్‌రెడ్డి, మహిళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభ, వ్యవసాయ కమిషన్ సభ్యులు భవాని రెడ్డి, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, అదనపు సీఈవో కాత్యాయిని, స్త్రీనిధి ఎమ్‌డీ విద్యాసాగర్ రెడ్డి, డబ్ల్యూఈ-హబ్ సీఈవో సీతా పల్లచోళ తదితరులు పాల్గొన్నారు. ఆ ప్రాంగణంలో తెలంగాణ చరిత్ర, పోరాటాలకు సంబంధించిన కళారూపాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మహిళా సంఘాలకు లోన్లు సులభంగా అందజేస్తున్న పలువురు బ్యాంకర్లను సన్మానించారు. స్టాళ్లను సీతక్క స్వయంగా సందర్శించారు. మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడారు. పలు ఉత్పత్తులను కొనుగోలు చేశారు. ప్రారంభ సభనుద్దేశించి మంత్రి సీతక్క మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధిలో మహిళలకు భాగస్వామ్యం కల్పించడం తమ సంకల్పమని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. ప్రతి మహిళను కోటీశ్వరురాలిని చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామనీ, ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు రూ. 27 వేల కోట్ల రుణాలను సమకూర్చామని వెల్లడించారు. 98 శాతం మహిళలు తాము తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తుండటంతో బ్యాంకులు మరింత ఉత్సాహంతో సహకరిస్తున్నాయని చెప్పారు. నారాయణపేటలో మహిళా సమాఖ్య పెట్రోల్ బంకును విజయవంతంగా నడుపుతోందని,

ఆరు నెలల్లో రూ. 13.7 లక్షల ఆదాయం సంపాదించిందని ప్రశంసించారు. సోలార్ పవర్ ప్రాజెక్టులు, పలు వ్యాపారాలను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామనీ, మహిళలు సంతోషంగా ఉంటే కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటుందని చెప్పారు. బ్యాంకుల రుణాల ద్వారా వడ్డీ వ్యాపారుల దోపిడీని అడ్డుకున్నామని, మహిళా సంఘాలు క్రమశిక్షణ, నమ్మకానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని చెప్పారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు

## ఆల్మట్టి ఎత్తు పెంపుతో మరణశాసనమే



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ఆల్మట్టి ఎత్తు పెంపుతో తెలంగాణకు కర్నాటక కాంగ్రెస్ మరణశాసనం రాసి దక్షిణ తెలంగాణను ఎడారిగా మార్చే కుట్ర చేస్తుంటే సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో జల్సాలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. దాని ఎత్తు పెరిగితే కృష్ణా జలాల్లో తెలంగాణ శాశ్వతంగా హక్కు కోల్పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టులో కేసుండగా కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గపు నిర్ణయం తీసుకుంటే రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారు? మహారాష్ట్ర సీఎం స్పందించినా రేవంత్‌కు చలనం రాదా? 5 ఫీట్ల ఎత్తు పెంచడానికే రూ.70 వేల కోట్ల నిధుల్ని ఖర్చు చేస్తుంటే, 40 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93 వేల కోట్లు ఖర్చు చేయడంలో తప్పేం ఉంది? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని కర్నాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుని మూడు రోజులైనా రేవంత్ రెడ్డికి చలనం లేదని విరుచుకుపడ్డారు. కేవలం 100 టిఎంసీల కోసమే ఆల్మట్టి ఎత్తు పెంచడం లేదనీ, కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆరోపించారు.

ఈ కుట్రపై ముఖ్యమంత్రి రేవంత్‌తో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జాతీయ పార్టీకి జాతీయ విధానం ఉండాలని సూచించారు. కర్నాటక రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని, ఇక్కడి రైతులను బలిస్తారా? అని ప్రశ్నించారు. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రను వెంటనే అడ్డుకోకపోతే రైతులతో కలిసి మహోద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఎందుకు పనికిరాకుండా పోతుందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో 90 శాతం పనులు పూర్తైన పాలమూరు రంగారెడ్డి పథకం నిర్వీర్యమవుతుంటే రేవంత్ చూస్తూ ఊరుకోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతేకాదు కర్నాటక నుంచి కృష్ణా నీళ్లు రాకపోతే జూరాలే నిండదన్న కేటీఆర్, రేవంత్ మొదలుపెట్టిన నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోత ల పథకం కూడా పడావు పడుతుందని హెచ్చరించారు. ఆల్మట్టి ఎత్తు పెంపు ఖర్చుతో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేసిన అవినీతి ఆరోపణలను కేటీఆర్ తిప్పికొట్టారు. కేవలం ఐదు అడుగుల ఎత్తు పెంచేందుకు అవసరమైన భూసేకరణ కోసమే రూ.70 వేల కోట్లు ఖర్చు చేయడంతో పాటు లక్షా 30 వేల ఎకరాల భూమిని సేకరిస్తున్నామని కర్నాటక ప్రభుత్వం చెపుతుందని తెలిపారు.

మరి 5 అడుగుల భూసేకరణకే అంత ఖర్చయితే, 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంపింగ్ స్టేషన్లు, 203 కిలోమీటర్ల టన్నెల్స్, 1,700 కిలోమీటర్ల కాలువలు, 40 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93 వేల కోట్ల ఖర్చు చేయడంలో తప్పేం ఉందని ప్రశ్నించారు. ఆల్మట్టి ఎత్తు పెంపు అంశం సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉందని కేటీఆర్ గుర్తుచేశారు. 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కష్ణా వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్-2 ఇచ్చిన అనుమతిపై సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసిందని తెలిపారు. ఎత్తు పెంపుతో మన రైతాంగ హక్కులు దెబ్బతింటాయని వాదించి స్టే తెచ్చిందని తెలిపారు. 2014లో తెలంగాణ ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఈ పోరాటాన్ని కొనసాగించి సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసి ఆ స్టే కొనసాగేలా చేశారని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును బలిపెట్టి గోదావరి జలాలను ఏపీకి ధారాధత్తం చేస్తున్న రేవంత్‌రెడ్డి ఇప్పుడు కృష్ణా జలాలను కర్నాటకకు దోచిపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలోని రెండు జీవనదులపై తెలంగాణ రైతుల హక్కులను కాలరాస్తున్న ఈ దుర్మార్గ జలదోపిడీకి వ్యతిరేకంగా న్యాయపోరాటం చేయడంతో పాటు రైతులతో కలిసి బీఆర్ఎస్ మహోద్యమాన్ని నిర్మిస్తుందని స్పష్టం చేశారు.

## భారత రాజ్యాంగ పీఠిక చదివారా?

న్యూఢిల్లీ : అమృత్ తెలంగాణ: జాతీయ ఐక్యతకు ప్రధానమైన ఆదర్శాలుగా లౌకికవాదం, ఆలోచనల్లో, విశ్వాసాల్లో స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం మన రాజ్యాంగం పీఠికలో పొందుపరచబడిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని సుప్రీం కోర్టు పిటిషనర్‌కు సూచించింది. చాముండేశ్వరి ఆలయంలో చారిత్రక మైసూరు దసరా ఉత్సవాలను బుకర్ ప్రైజ్ విజేత, ముస్లిం అయిన బాను ముష్తాక్ ప్రారంభించాలని తాను కోరుకోవడం లేదంటూ బెంగళూరు నివాసి హెచ్.ఎస్.గౌరవ్ సుప్రీంను ఆశ్రయించారు. ఆయన పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన బెంచ్ తోసిపుచ్చింది. భారత రాజ్యాంగం పీఠికను చదివారా లేదా అని పిటిషనర్‌ను ప్రశ్నించింది. అసలు రాజ్యాంగ పీఠిక అంటే ఏమిటి? అని జస్టిస్ నాథ్ పిటిషనర్‌ను ప్రశ్నించారు. దసరా ఉత్సవాలను బాను ముష్తాక్‌తో ప్రారంభించాలనుకోవడం ప్రభుత్వం తీసుకున్న కేవలం రాజకీయపరమైన చర్య అని పిటిషనర్ తరపు న్యాయవాది పి.బి.సురేష్ వాదించారు. హిందూయేతర వ్యక్తిని హిందూ మతపరమైన కార్యక్రమాల్లో ఎలా భాగం చేస్తారని ఆయన విస్మయం వ్యక్తం చేశారు. సెప్టెంబరు 22న ప్రారంభమయ్యే దసరా ఉత్సవాల్లో రెండు అంశాలు వున్నాయని, ఒకటి రిబ్బన్ కటింగ్, అది సెక్యులర్ కార్యక్రమమేనని, కానీ ఆ తర్వాత ఆలయ దేవతకు చేసే పూజ హిందూ మత ఆచారాతో కూడి వుంటుందని చెప్పారు. రాజ్యాంగంలోని 25వ అధికరణ (మతస్వేచ్ఛ) కింద ముఖ్యమైన మత ఆచారాల్లో భాగంగా హిందువే పూజ చేయాలని పిటిషనర్ వాదించారు. కర్ణాటక హైకోర్టు కూడా ఈ కేసును సెప్టెంబరు 15న కొట్టివేసింది. బాను ముష్తాక్ ముస్లిం కమ్యూనిటీకి చెందినవారని, ఆమెను హిందూయేతర వ్యక్తిగా చూడకపోవడం తప్పని పిటిషన్ వాదించింది. అందువల్ల ఆమె హిందూ దేవత ముందు పూజలుచేయరాదని, అది హిందూ మత ఆచారాలకు, పద్దతులకు వ్యతిరేకమ ని స్పష్టం చేసింది. జస్టిస్ నాథ్ జోక్యం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని కర్ణాటక ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు.

## ఢిల్లీ మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: ఢిల్లీ మీడియాతో చీట్ చాట్ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక ఎన్నికలు జరపడం కష్టమని తెలిపారు. అదే విధంగా పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కూడా మాట్లాడారు. కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదని స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత అంశంపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల జీతాల నుంచి రూ.5000లు ఆ పార్టీకే వెళ్తుందని అన్నారు. నిధులు సైతం బీఆర్ఎస్‌కే వెళ్తున్నాయని తెలిపారు. అసెంబ్లీ వేదికగా మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ తమకు 37 మంది ఎమ్మెల్యేల బలం ఉందని, సమయం కేటాయించాలని కోరారని గుర్తుచేశారు సీఎం రేవంత్ రెడ్డి.

## మైనార్టీలకు మరో రెండు కొత్త పథకాలు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మరో చారిత్రాత్మక అడుగు వేసింది. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో రెండు కొత్త పథకాలను సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. "ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన", "రేవంతన్నా కా సహారా %-% మిస్కీన్‌ల కోసం" పేరుతో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు సంబంధించిన పోర్టల్‌ను ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. ఈ రెండు పథకాలను ముస్లిం మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. "ఆ పథకాలు మైనార్టీల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తాయి. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తాయి'' అని చెప్పారు. "వితంతువులు, విడాకులు పొందినవారు, అనాథలు, అవివాహిత మహిళలు చిన్న వ్యాపారాలు మొదలుపెట్టి స్వయం ఉపాధి పొందేలా ఇందిరమ్మ యోజన తోడ్పడుతుంది" అని తెలిపారు. ఫఖీర్, దుదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాలు ఇవ్వడం వల్ల వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తుందని చెప్పారు. ఈ పథకాలకు రూ.30 కోట్లు కేటాయించడం మైనారిటీల పట్ల ప్రభుత్వ అంకితభావానికి నిదర్శనమని వివరించారు.

మైనారిటీల అభివృద్ధి అంటే కేవలం సబ్సిడీలు కాదనీ, వారి స్వయం ఉపాధికి దారి చూపడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన వితంతువులు, విడాకులు పొందినవారు, అనాథలు, అవివాహిత మహిళలకు రూ.50వేలు సాయమందించటం లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. రేవంతన్నా కా సహారా - మిస్కీన్‌ల కోసం ఫఖీర్, దుదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాలు, ఒక్కొక్కరికి రూ.ఒక లక్ష గ్రాంట్‌గా ఇవ్వనున్నారు. నేటి(19.9.2025) నుంచి 6.10.25 వరకు రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకోవాలనీ, ఆఫ్‌లైన్ దరఖాస్తులు పరిగణలోకి తీసుకోబోరని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ ఒబెదుల్లా కొత్వాల్, వక్ఫ్ బోర్డు చైర్మెన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, గ్రంథాలయాల చైర్మెన్ డాక్టర్ రియాజ్, కో-ఆపరేటివ్ యూనియన్ చైర్మెన్ మోహన్ రెడ్డి, ఎం.డి కాంతి వెస్లీ , షఫియుల్లా, ఏజీఎం కె. పెర్సిస్, రీజినల్ అధికారి ప్రవీణ్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కోసం లంచమడిగితే ఫోన్ చేయండి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఇందిరమ్మ ఇండ్ల కోసం లంచమడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 18005995991కు కాల్ చేసి వివరాలను తెలియజేస్తే 24 గంటల్లో చర్యలు తీసుకుంటామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. పేదవాడి సొంతింటి కలను నెరవేర్చే సంకల్పంతో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇండ్ల మంజూరు, చెల్లింపుల విషయంలో అవినీతికి పాల్పడితే ఉపేక్షించబో మని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల సమస్యలు, సందేహాల కోసం ప్రారంభించిన కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదులపై శుక్రవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని మంత్రి సమీక్షించారు. హౌసింగ్ కార్పొరేషన్ ఎమ్‌డీ వీపీ గౌతమ్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్ (సీజీజీ) ఎడిజీ సంగ్రామ్ సింగ్ పాటిల్‌తో కలిసి మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ఏయే అంశాలపై కాల్ సెంటర్‌కు ఫిర్యాదులు వస్తున్నాయంటూ మంత్రి ఆరా తీశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు లబ్దిదారుల నుంచి లంచమడిగే ఇందిరమ్మ కమిటీ సభ్యులను తక్షణం కమిటీ నుంచి తొలగించి క్రిమినల్ కేసు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.

దీనికి సంబంధించి సూర్యాపేట జిల్లా మధిరాల మండలం పోలుమల్ల గ్రామంలో కొండ లింగయ్య అనే వ్యక్తికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోసం పదివేలు డిమాండ్ చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు సత్తెయ్యను, జనగాం జిల్లా దేవరుప్పల మండలం పడమటి తండాలో శివమ్మ అనే లబ్దిదారు నుంచి రూ.30వేలు ఇవ్వాలని గ్రామ పంచాయితీ సెక్రటరీ డిమాండ్ చేశారంటూ ఈ సందర్భంగా పేర్కొన్నారు. వీటిపై పూర్తిస్థాయి విచారణ జరిపి 24 గంటల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఖమ్మం, జగిత్యాల, కొత్తగూడెం, ఆదిలాబాద్ జిల్లాల్లో ఇండ్లు మంజూరు కాని ఆ నలుగురికి వారి ఖాతాలో నిధులు జమ చేసిన గ్రామ పంచాయితీ సెక్రటరీలను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆదేశించారు. ఇంటి నిర్మాణ దశలను బట్టి ప్రతి సోమవారం నిధులను విడుదల చేస్తున్నామని తెలిపారు. అయితే కొన్ని బ్యాంకులు ఈ నిధులను లబ్దిదారుల ఖాతాలో జమచేసి పాత బకాయిల కింద జమ చేసుకుంటున్నాయని చెప్పారు. అలాంటి బ్యాంకులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిపై రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీకి లేఖ రాయాలని సూచించారు. ఆధార్ నెంబర్ ఆధారంగా చెల్లింపుల్లో ఎదురవుతున్న సమస్యలను ఈనెల 25వ తేదీలోగా పరిష్కరించి దసరా పండగలోపు చెల్లింపులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఏఈలు కూడా ప్రతి గ్రామంలో లబ్దిదారుని వద్దకు వెళ్లి ఆధార్, బ్యాంకు వివరాలను పరిశీలించాలని సూచించారు. లబ్దిదారులు ఆధార్‌నెంబర్‌తో బ్యాంకు ఖాతాను అనుసంధానం చేసుకోవాలని కోరారు. ఆధార్ నెంబర్‌గానీ, పేరుగానీ తప్పుగా ఉంటే గ్రామ కార్యదర్శి, ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లి సరి చేసుకోవాలన్నారు.

## ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.

### ఈ సమావేశానికి అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధ్యక్షత వహించారు.







ఛాంపియన్ స్టూడెంట్ లతో జిల్లా పాలన అధికారి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఈ సందర్భంగా విద్యార్థులలో ఆరోగ్యకరమైన అలవాట్లు , ప్రవర్తనలో వచ్చిన మార్పులను చాంపియన్ స్టూడెంట్స్ తమ సందేశాల ద్వారా, డ్రాయింగ్స్ , ఇతర ప్రదర్శనల ద్వారా వివరించారు. విద్యార్థుల సృజనాత్మకతను పరిశీలించిన కలెక్టర్ వారికి పలు ఆరోగ్య సూచనలు, సలహాలు ఇచ్చి, వాటిని నిత్య జీవితంలో పాటించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. అనంతరం చాంపియన్ స్టూడెంట్స్‌కి సర్టిఫికెట్లు అందించారు. అలాగే రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి పాఠశాల నుండి వచ్చిన స్టూడెంట్ చాంపియన్‌లు ఆరోగ్యపరంగా ఉన్న ఆరు ముఖ్య అంశాలపై విద్యార్థులు తల్లిదండ్రుల్లో వచ్చిన మార్పులను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంలో, బాలికల పాఠశాల విద్యార్థులు “సోది చెబుతానమ్మ సోది” అనే రూపకతతో కోయదొర వేషధారణలో ప్రదర్శన ఇవ్వగా, పెండల్ వాడ పాఠశాల విద్యార్థులు తయారు చేసిన మాదకద్రవ్యాలు, జంక్ ఫుడ్, పోషకాహార సంబంధిత చార్ట్ కలెక్టర్ ప్రశంసించారు.

కలెక్టర్ మాట్లాడుతూ

ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రతి విద్యార్థి పాటించాలని, రక్తహీనత నివారణకు పోషకాహారం తీసుకోవాలని,విద్యార్థులు పాఠశాలకు వచ్చే ముందు ఇంట్లోనే టిఫిన్ చేయాలని, తినకుండా రాకూడదని, జంక్ ఫుడ్‌కి బదులుగా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. టీమ్ ద్వారా విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఉపాధ్యాయుల సహకారం అన్ని వేళల్లో కొనసాగుతుందని విద్యార్థులు తెలిపారు కలెక్టర్ మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే ప్రమాదాలపై విద్యార్థులు, తల్లిదండ్రులు, సమాజానికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని తెలిపారు. ఈ విధంగా ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ద్వారా సమాజంలో మానసిక, శారీరక ఆరోగ్యంపై మార్పు రావడం జరుగుతోందని పేర్కొన్నారు.


## జిల్లాలోని అటవీ, గిరిజన ప్రాంతాల పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన అంశాలపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, రహదారులు, భవనాల శాఖల ద్వారా మంజూరైన పనులపై సమగ్ర సమీక్ష జరిపారు. ఇప్పటికే చేపట్టిన పనుల పురోగతిని, అటవీ అనుమతుల మంజూరు స్థితిని వివరంగా అధికారుల వద్ద నుండి తెలుసుకున్నారు. అటవీ ప్రాంతాల్లో ప్రాజెక్టులు అమలు చేయడంలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించేందుకు సమన్వయం అవసరమని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా రెవెన్యూ, అటవీ శాఖలు కలసి జాయింట్ సర్వే చేపట్టి, భూవివాదాలు లేకుండా పనులను పూర్తి చేయాలని సూచించారు. అలాగే స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ సర్వే, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వే చేపట్టాలని, అభివృద్ధి పనుల పర్యవేక్షణ వంటి అంశాలపై చర్యలు తీసుకోవాలని సూచించారు.. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఎఫ్ఓ నాగినిబాను, భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డ ఎలక్టోరల్ ఆఫీసర్ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.








వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా పాలన అధికారి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ లోకల్ బాడీస్) శ్యామలాదేవి ,రాజేశ్వర్, ట్రైనీ కలెక్టర్ సలోని , ఆర్డిఓ స్రవంతి, తహసీల్దార్లు కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్నారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ తహసిల్దార్ లకు తగు సూచనలు సలహాలు చేశారు BLO లుగా పనిచేస్తున్న సంబంధిత ఉద్యోగులు తక్షణమే చురుగ్గా పాల్గొనాలని, తహశీల్దార్ కార్యాలయాల వద్ద 24.09.2025 వరకు కొనసాగే ఓటరు జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు. ఇంతకుముందు అనుభవాన్ని పరిగణనలోకి తీసుకొని విధులు నిర్వహించాలని, జిల్లా కలెక్టర్ తెలిపారు. అంతకుముందు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ 2002, 2025 ఓటరు జాబితాల సరిపోల్చే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఓటర్ల జాబితాల మధ్య విశ్లేషణ, మ్యాచింగ్, బ్యాచింగ్ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితా పరిశీలనను వ్యవస్థీకృతంగా నిర్వహించేందుకు 4 కేటగిరీలుగా విభజించి తదనగుణంగా నిర్దేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కేటగిరీ ABCD ల వారిగా నిర్వహించాలని ఈ నెల 24 వ తేదీ లోగా ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా నివేదికలు రూపొందించాలని తెలిపారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు.

## స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) నిర్వహణకు అధికారులు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.




వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న నిర్మల్ జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి శుక్రవారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ హైదరాబాదు నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటర్ జాబితాలో డూప్లికేట్ ఓట్లు, నకిలీ ఓట్ల తొలగింపు కు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో చివరగా 2002 లో ఎస్ఐఆర్ చేయడం జరిగిందని తెలిపారు. ఎస్ఐఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బిఎల్ఓ, పర్యవేక్షకులు తగినంత మంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ, ఎస్ఐఆర్ నిర్వహణపై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి అవగాహన కలిగేలా




తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ నిర్వహణకు ముందుగానే ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్ఐఆర్ వివరాలను 2025 ఎస్ఎస్ఆర్ డేటా తో సరిపోల్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవోరత్నకళ్యాణి, అధికారులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన క్రైస్తవ మైనారిటీలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కమిషన్ చైర్మన్ దీపక్ జాన్ పిలుపునిచ్చారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో క్రైస్తవ మైనారిటీల సమస్యలపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సమక్షంలో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని క్రైస్తవులు అభివృద్ధి సాధించాలని అన్నారు. జిల్లాలోని ఆయా నియోజకవర్గాలలో చర్చి నిర్మాణాల కోసం స్థలాల కేటాయింపు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, క్రైస్తవుల కుల, వివాహ ధ్రువీకరణ పత్రాల మంజూరు, సమాధుల కోసం స్థలాల కేటాయింపు తదితర అంశాల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్రైస్తవ మైనారిటీల సమస్యల పరిష్కారానికి తగిన సిఫారసులు ప్రభుత్వానికి పంపుతామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రైస్తవ మైనార్టీల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన క్రైస్తవులకు ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత శాఖాధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. చర్చి, కమ్యూనిటీ హాల్ నిర్మాణ అనుమతుల విషయంలో అవసరమైన చర్యలు చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశారు. అంతకు ముందు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్లు తమ సమస్యలను కమిషన్ చైర్మన్ కు వివరించారు. అనంతరం కలెక్టర్, చైర్మన్ ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, అసోసియేట్ పాస్టర్లు, జిల్లా స్థాయి క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి బ్యాంకింగ్ కార్యకలాపాలపై అవగాహన కలిగి ఉండాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ గోపాల్ సూచించారు.




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సొన్ మండలం వెల్మల్ బొప్పారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శు క్రవారం బాలశక్తి కార్యక్రమంలో భాగంగా బ్యాంకింగ్ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎల్‌డీఎం మాట్లాడుతూ, జిల్లాలో బాలశక్తి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతున్నాయని, వాటిలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. విద్యార్థులు రోజువారీ బ్యాంకు లావాదేవీలు, ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఏటీఎం వినియోగం, పాయింట్ ఆఫ్ సేల్ (పి.ఓ.ఎస్), ఐఎంపిఎస్, ఆర్టీజిఎస్, నెఫ్ట్ తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను తరచూ సమీప బ్యాంకులకు తీసుకెళ్లి అక్కడి లావాదేవీలను ప్రత్యక్షంగా చూపించాలని, తద్వారా సైబర్ క్రైమ్ వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితో పాటు వివిధ బ్యాంకుల ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇండ్లను పరిశీలించిన గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

### గృహ ప్రవేశాలు చేసుకున్న లబ్దిదారులకు సన్మానించిన ఎమ్మెల్యే కేసీఆర్ కాలనిలో అన్ని వసతులు కల్పిస్తాం

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ భీంపూర్ మండలంలోని కరంజి టి లో పర్యటించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గత ప్రభుత్వంలో కేసీఆర్ గారు నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను ఈరోజు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు పరిశీలించారు. ఈ సందర్భంగా గృహ ప్రవేశాలు చేసుకున్న పలువురు లబ్దిదారులకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్మాట్లాడుతూ కేసీఆర్ కాలనిలో త్వరలోనే అన్ని వసతులు కల్పిస్తామని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావలని అన్నారు. వీరి వెంట పంచాయతీ రాజ్ ఈఈ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## కేసీఆర్ హయాంలో మంజూరు అయిన సబ్ సెంటర్ ను ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

### విద్యా వైద్యానికి పెద్దపీట వేసింది ఆనాటి కేసీఆర్ ప్రభుత్వమే బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

అమృత్ తెలంగాణ ఇచ్చోడా న్యూస్ తాంసి మండల కేంద్రంలో గత కేసీఆర్ ప్రభుత్వంలో రూ. 20 లక్షలు మంజూరు అయిన నూతనంగా నిర్మించిన హెల్త్ సబ్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ పాటు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజ రయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక విద్య వైద్యానికి పెద్దపీట వేశారని ప్రతీ గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో




కార్పొరేట్ వైద్యం అందించాలనే సంకల్పంతో ముందుకెళ్లారన్నారు. ఈ కార్యక్రమంలో DMHO, PR EE, AE, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గిరిజన ఆశ్రమ పాఠశాల ఫ్రెషేర్స్ డే లో పాల్గొన్న గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## విద్యార్థులకు నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది క్రీడల్లో రాణించండి నా ఆశీర్వాదం మీపై ఉంది అనిల్ అన్న మీకు 24 గంటలు అందుబాటులో ఉంటాడు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : నెరడిగొండ మండలంలోని బుగ్గరాం గ్రామంలో గల గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన ఫ్రెషేర్స్ డే వేడుకలకు ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలు ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రిన్సిపాల్ మరియు పాఠకులు సన్మానించారు. అనంతరం విద్యార్థినిలు చేసిన నృత్యాలు వీక్షించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ పాఠశాలను మరింత అభివృద్ధి చేసుకుందామని విద్యార్థులకు తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. అనిల్ అన్న 24 గంటలు అందుబాటులో ఉంటాడని ఏ సమస్య వచ్చినా అన్న దగ్గరికి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, రాథోడ్ సురేందర్, నెరడిగొండ మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, కృష్ణ, శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు

# భారీ వర్షాల ప్రభావంతో దెబ్బతిన్న రహదారులపై అత్యవసర మరమ్మత్తులు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు










అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలో ఇటీవలి కురిసిన భారీ వర్షాల కారణంగా పంచాయతీరాజ్, ఆర్ / బి (రోడ్స్ / బిల్డింగ్స్) శాఖ పరిధిలోని రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అనేక గ్రామీణ ప్రాంతాలు మాండల కేంద్రాలకు, జిల్లా కేంద్రానికి కలిసే రహదారులు గుంతలు పడటంతో, రవాణా అంతరాయం ఏర్పడింది. ప్రజలు రోజువారీ ప్రయాణంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దృష్టికి వచ్చిన వెంటనే, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష జరిపి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంజనీరింగ్ బృందాలు ఇప్పటికే నష్టపరిహారం అంచనాలు వేసి, అత్యవసర మరమ్మత్తు పనులు ప్రారంభించాయి. రహదారులపై వర్షాల వల్ల ఏర్పడిన గుంతలను పూడ్చి, నీటి నిల్వలను తొలగించి, వాహన రాకపోకలు సురక్షితంగా సాగేందుకు తాత్కాలిక మరమ్మత్తులు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి మాండల, జిల్లా కేంద్రాలకు కలిపే ప్రధాన రహదారులకు ప్రాధాన్యం ఇచ్చి మరమ్మత్తు పనులు వేగవంతం చేస్తున్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు రవాణా ఇబ్బందులు కలగకుండా వెంటనే చర్యలు తీసుకున్నాము.

జిల్లాలో రహదారి సౌకర్యాల పునరుద్ధరణ చర్యలలో భాగంగా పలు మార్గాలలో తాత్కాలిక మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. నర్సాపూర్ – జి, కుప్టీ రోడ్ పై తాత్కాలిక పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. అలాగే అల్లంపల్లి రోడ్ కడెం మండల పరిధిలో రహదారి పునరుద్ధరణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. అదేవిధంగా తానూర్ మండలంలోని తానూర్ నుండి ముగ్లీ రహదారి పై వరదల నష్టానికి తాత్కాలిక పునరుద్ధరణ పనులు చేపట్టడం జరిగింది. సంబంధిత శాఖల అధికారులు పనులను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో రహదారులు శాశ్వతంగా ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాము. అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆమె పేర్కొన్నారు. అలాగే, ఇకపై వర్షాల ప్రభావంతో రహదారులు దెబ్బతిన్న చోట్ల వెంటనే స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యమైన రహదారులకు పర్మనెంట్ రోడ్డు రిపేర్ ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నాణ్యతపై తనిఖీలు. మాన్సూన్ సీజన్‌కు ముందే రహదారుల పరిస్థితి సమీక్షించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా ప్రజల రవాణా సమస్యలు తొలగించడమే లక్ష్యమని, రోడ్ల మరమ్మత్తు పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# కుమారుని జన్మదినం సందర్భంగా తండ్రి రక్తదానం

## పుట్టినరోజును నూతన ఒరవడి సృష్టించిన పిట్టల వంశీ



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 19 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన పిట్టెల వంశీ తన పెద్ద కుమారుడు పిట్టల అకీరా నందన్ జన్మదినం సందర్భంగా శుక్రవారం మెట్ పల్లిలోని రాధ్య బ్లడ్ బ్యాంక్ లో రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. అనంతరం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మహమ్మద్ సలీంకు వాటర్ ప్యూరిఫైయర్ ను అందించారు. పిల్లల సమక్షంలో రక్తదానం, సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తే పిల్లల్లోనూ సేవ చేయాలనే ఆలోచన వస్తుందని, యువత తమ పుట్టినరోజు, పెళ్లిరోజుల సందర్భంగా విలాసాలకు బదులు ఇతరులకు సహాయం చేయాలని వంశీ సూచించారు. వంశీని పలువురు అభినందించారు.

# ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరున మొక్కలు నాటాలి : ఇబ్రహీంపట్నం ఎంపీడీవో మహ్మద్ సలీం



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 19 ఇబ్రహీంపట్నం ఎంపీడీవో మహమ్మద్ సలీం శుక్రవారం వర్షకోండ, కోమటికోండపూర్ గ్రామాలలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరున మొక్కలు నాటి, అది వృక్షమయ్యే వరకు సంరక్షించుకోవాలని సూచించారు. దీనివల్ల రాబోయే తరానికి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించిన వారమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరిత, ప్రవీణ్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ వినోద్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



కోరుట్ల అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 19 ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందిన మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ ను శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగా మధుయాష్కి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.వారితో పాటు హైదరాబాద్ కు చెందిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్, జువ్వడి ఆశ్రీత్ రావు లు కూడా ఉన్నారు. జగిత్యాల జిల్లా కోరుట్ల ప్రాంతానికి చెందిన మధుయాష్కి గౌడ్ ఆరోగ్యం గురించి నాయకులు ఆరా తీశారు.

# జోగన్ పల్లి లో ఇందిరమ్మ ఇంటి స్లాబ్ ను పరిశీలించిన ఎంపిడివో రామకృష్ణ







అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 19 కోరుట్ల రూరల్ జోగన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా పశువుల అన్నపూర్ణ నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి స్లాబ్ ను కోరుట్ల ఎంపీడీవో రామకృష్ణ శుక్రవారం రోజున పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి హకీమ్, యూత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ సైదు గంగాధర్, బిట్టుకు సహదేవ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వేములకుర్తి గ్రామ రెవెన్యూ శాఖ పరిపాలన అధికారిగా గుండ శ్రీనాథ్ బాధ్యతల స్వీకరణ



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 19 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామ రెవెన్యూ శాఖ పరిపాలన అధికారిగా గుండా శ్రీనాథ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. భూమి సమస్యలు, రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ఆయన విధులు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి గుదురు శ్రీకాంత్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుమ్మల గంగన్న, ఉపధ్యక్షుడు దుంపెట మహేష్, కోశాధికారి పుప్పాల అశోక్, రైతు ఉత్పతుల సంఘ డైరెక్టర్ రాధరపు దేవదాస్, కారోబార్ కుంబల నారయణ, పట్నం లక్ష్మణ్ తదితరులు అధికారి శ్రీనాథ్‌ను అభినందించారు.

# ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి : ఎమ్మెల్యే పాయల్ శంకర్





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ నిరుపేదలకు ప్రధానమంత్రి జన్మన్ యోజన పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా చేపట్టాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మావల మండలంలోని దుబ్బగూడ కాలనీలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలిసి ఎమ్మెల్యే ఇంటి నిర్మాణ పనులకు భూమి పూజ చేసి, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సొంతిల్లు లేక ఇబ్బంది పడుతున్న ప్రజల సొంతింటి కలను సహకారం చేసేందుకు కేంద్ర, ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టినని అన్నారు. నిరుపేదలందరికీ ఇంటి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రఘుపతి. రవి రెడ్డి. దశరథ్. గంగారెడ్డి. నిఖిల్ ఆకుల ప్రవీణ్ . ముకుందరావు. నాందేవ్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఇళ్ల నిర్మాణం ఎమ్మెల్యే పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : నిరుపేదలకు సొంతింటి కలలు సహకారం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఇండ్ల నిర్మాణాలు చేపడుతుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా జైనథ్, బోరజ్ మండలాల్లో పలు గ్రామాల్లో ఇళ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో శుక్రవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోరోజ్ మండలంలోని పెండల్వాడా, లేఖర్ వాడ, బాలాపూర్, షావాపూర్ గ్రామాలలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లబ్దిదారులతో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ముందుగా ఆయా గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యే కు డప్పు చప్పులతో గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి, శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిట్ట చివరి వరసలో ఉన్న నిరుపేదలకు సొంతిల్లు ఉండాలని లక్ష్యంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు మధ్య దళారులను నమ్మకుండా నేరుగా లబ్ధిదారులే నిర్మాణ పనులను చేపట్టుకోవాలని సూచించారు. ఆదిలాబాద్ నియోజకవర్గానికి 5,500 ఇండ్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు.



దంపతులను సన్మానిస్తున్న శాసనసభ్యులు పాయల్ శంకర్ దృశ్యం

ఎన్నికల సమయంలోనే రాజకీయాలు, ఎన్నికల తర్వాత అభివృద్ధి కార్యక్రమాలపైనే దృష్టి సారించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు.. కరుణాకర్ రెడ్డి రాందాస్ అశోక్ రెడ్డి నరేష్ సన్నీ . వెంకన్న. జైపాల్. ముకున్. ఉల్లాస్ రెడ్డి. రాకేష్. రాజు వేణు.. గ్రామస్తులు పాల్గొన్నారు

# ఆరోగ్య పాఠశాల మరియు ఆంటీ డ్రగ్స్ డే రివ్యూ కార్యక్రమం

## (జందాపూర్ ఎంపీ యుపిఎస్ పాఠశాల విద్యార్థిని అభినందించిన కలెక్టర్)

అమృత తెలంగాణ అదిలాబాద్ న్యూస్ అక్షర విజేత అదిలాబాద్ టౌన్: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జందాపూర్ గ్రామానికి చెందిన బొబ్బిలి సుమ రామచందర్ లా దంపతుల కుమారుడైన బొబ్బిలి వంశీకృష్ణ జందాపూర్ లోని ఎంపీ యుపిఎస్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నాడు. తెలంగాణ ప్రభుత్వం విశిష్టంగా ప్రారంభించిన ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా వంశీకృష్ణ ఆరోగ్య పాఠశాల యాంటీ డ్రగ్స్ విషయాల పట్ల విపులంగా కలెక్టర్ ముందు వివరించడం జరిగింది. అందరి ముందు నిర్భయంగా క్షుణ్ణంగా ప్రతిభా పాటవాలు వివరించిన విద్యార్థిని కలెక్టర్ రాజర్షి షా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రోత్సహించిన ప్రధానోపాధ్యాయులు బాసలింగన్న ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




అదిలాబాద్ జిల్లా పాలన అధికారి చేతుల మీదుగా సర్టిఫికెట్ తీసుకుంటున్న బొబ్బిలి వంశీకృష్ణ

# ఉపాధ్యాయునికి ఆత్మీయ వీడ్కోలు ..

జుక్కల్ : అమృత్ తెలంగాణ: మండలంలోని బస్వాపూర్ గ్రామలోని ఎంపీ యుపిఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణ గౌడ్ ఇటీవలే విధులు నిర్వహించారు. పదోన్నతిలో భాగంగా జుక్కల్ మండలంలోని బస్వాపూర్ నుండి ఎంపియుపిఎస్ మద్నూర్ మండలం కొడ్చీరా గ్రామ పాఠశాలకు వెళ్తున్న క్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. అదేవిధంగా తోటి ఉపాధ్యాయునికి ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పదోన్నతి మద్నూర్ మండలం కు వెళ్తున్న క్రమంలో గ్రామస్తులు కూడా ఉపాధ్యాయునికి శుభాకాంక్షలు తెలియజేసి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బస్వాపూర్ గ్రామ ఎంపియుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జై చంద్ , ఉపాధ్యాయులు సుభాష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం , విద్యార్థిని , విద్యార్థులు , గ్రామస్తులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, మర్యాదపూర్వకంగా కలిసిన అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొందిన భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్

## పదోన్నతి పొందిన పోలీసు అధికారి జిల్లాకు గర్వకారణం - జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ అడిషనల్ ఎస్పీ హెూదా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...

“ఒక అధికారి వృత్తి జీవితంలో పొందే పదోన్నతి అనేది కేవలం పదవి పెరుగుదల మాత్రమే కాదు, అది ఆయన చూపిన కృషి, అంకితభావం, క్రమశిక్షణకు లభించే గుర్తింపు. భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఐపీఎస్ ఇప్పటివరకు ప్రజలతో మమేకమై పనిచేసిన తీరు, బాధ్యతాయుతంగా వ్యవహరించిన తీరే ఆయనకు ఈ పదోన్నతి రావడానికి ప్రధాన కారణం. ఇకపై కూడా కొత్త బాధ్యతల్లో అదే ఉత్సాహం, నిజాయితీతో ముందుకు సాగుతారని నాకు పూర్తి విశ్వాసం ఉంది.” అని అభినందించారు.

ఇక అవినాష్ కుమార్ స్పందిస్తూ.

“ఈ పదోన్నతి నాకు వ్యక్తిగత గౌరవం మాత్రమే కాకుండా, నా ముందుండి నడిపిస్తున్న జిల్లా ఎస్పీ గారి ప్రోత్సాహం, మార్గనిర్దేశం, అలాగే నాతో పాటు పనిచేస్తున్న అధికారులు, సిబ్బందికీ చెందుతుంది. భవిష్యత్తులో కూడా నా సేవల ద్వారా పోలీస్ డిపార్ట్మెంట్ ప్రతిష్టను మరింత పెంపొందించేలా కృషి చేస్తాను.” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తో పాటు అడిషనల్ ఎస్పీ ఉ



పేందర్ రెడ్డి, పదోన్నతి పొందిన భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# అదనపు ఎస్పీగా పదోన్నతి పొందిన ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ .

## భుజస్కందాలపై సింహ తలాటం చిహ్నాన్ని అలంకరించి అభినందనలు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఉట్నూర్ ఏఎస్పి గా ఉన్నటువంటి కాజల్ సింగ్ గురువారం అదనపు ఎస్పీగా పదోన్నతి రాగా నిర్వహించిన నెల వారి నేర సమీక్ష సమావేశంలో సిబ్బంది సమక్షంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఉట్నూర్ ఏఎస్పీ నుండి అదనపు ఎస్పీగా పదోన్నతి పొందిన కాజల్ సింగ్ పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, భుజస్కందాలపై సింహ తలాటం చిహ్నాన్ని అలంకరించి అభినందనలు తెలియజేశారు. సిబ్బంది కరతాల ధ్వనుల నడుమ నూతనంగా పదోన్నతి పొందిన ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు పోతారం శ్రీనివాస్ ఎల్ జీవన్ రెడ్డి కమతం ఇంద్రవర్ధన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కార్యవర్గం ఎన్నిక అధ్యక్షులుగా భైరిరవి..



డిచ్ పల్లి అమృత్ తెలంగాణ: ఇందల్ వాయి మండలంలోని ఇందల్ వాయి గ్రామంలో శుక్రవారం మున్నూరు కాపు సంఘ సభ్యుల సమావేశం నిర్వహించి కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బైరాగి రవి ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి గొంగ గంగాధర్, ఉపాధ్యక్షులు ఉప్పల్వాయి శంకర్, గురిజాల నవీన్, కార్యదర్శి గా ఉప్పల్వాయి రఘుపతి, కోశాధికారి బిక్కె సాయిలు, సభ్యులను, సలహాదారులను సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బైరాగి రవి మాట్లాడుతూ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సహకారంతో మున్నూరు కాపులు ఎదుర్కొంటున్న సమస్యల్ని దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారానికి సంఘ సభ్యులతో కలిసి కృషి చేస్తానని,సంఘ సభ్యులు ఏకమై సంఘం ను ఎన్నుకున్నాందుకు గాను వారందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# సఖి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



మాక్లూర్ :అమృత్ తెలంగాణ: మండలంలోని దాస్ నగర్ సమీపంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో సఖి ఆధ్వర్యంలో శుక్రవారం అవగహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫేస్ బుక్, సోషల్ మీడియాను జాగ్రత్తగా ఉపయోగించాలని విద్యార్థులకు సూచించారు. అత్యవసరంలో బాలికలు 181హెల్ప్లైన్‌కు సమాచారం అందించాలన్నారు. అదే విధంగా సైబర్ నేరాలు, బాలకార్మిక నిరోధకచట్టాలు, మహిళ సంరక్షణ చట్టాలు, బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇందులో సఖినిర్వాహకులు కవిత, సౌమ్య, బాను ప్రియా , సంగీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# గంజాయి మొక్కలు ధ్వంసం

రామారెడ్డి అమృత్ తెలంగాణ: మండలంలోని న్యాల్ తండాలో గంజాయి మొక్కలను ధ్వంసం చేసిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తాండాకు చెందిన రాజేందర్ ఇంటి పరిసరాల్లో 28 గంజాయి మొక్కలను సాగు చేస్తుండగా, పక్క సమాచారం మేరకు కామారెడ్డి రూరల్ సీఐ రమణ ఆధ్వర్యంలో దాడి చేసి మొక్కలను ధ్వంసం చేసి, రాజేందర్ పై కేసు నమోదు చేసినట్లు తెలుస్తుంది. శుక్రవారం



మధ్యాహ్నం సంఘటన చోటు చేసుకోగా, సాయంత్రం 7:40 నిమిషాలైనా పోలీసులు వివరాలు వెల్లడించకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# ఎద అందాలతో రామ్ చరణ్ హీరోయిన్ రచ్చ



బాలీవుడ్ నటి ఈషా గుప్తా గ్లామర్ సెన్సేషన్ గా మారిన విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో హాట్ అండ్ బోల్డ్ అందాలను వడ్డిస్తూ క్రేజ్ సంపాదించుకుంది. నటిగానే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూ కేరాఫ్ అడ్రస్ గా మారింది ఈ ముద్దుగుమ్మ రామ్ చరణ్ తేజ్ నటించిన వినయ విధేయ రామ చిత్రంలో స్పెషల్ అపియరెన్స్ తో ఈ భామ తెలుగు ఆడియెన్స్ ను అలరించింది. ఈ స్పెషల్ సాంగ్ లో ఈషా అందాల బోరతకు కుర్రకారు ఫిదా అయ్యారు. నిజం చెప్పాలంటే ఈ హార్ట్ పాప గ్లామర్ షో చూస్తే తట్టుకోవడం కష్టమే. అందాలను విందు చేయడంలో ఈషా స్టైలే వేరు. న్యూడ్ గా కనపడటం ఈషాకు కొత్తేమీ కాదు. టూ పీస్..బికినీ.. అర్ధనగ్న- నగ్న పోజులు అంటూ ఎప్పటికప్పుడూ హాట్ టాపిక్ గా మారుతోంది. అయితే తాజాగా ఈ భామ తన కొత్త గ్లామర్ పిక్స్ ను అభిమానులతో పంచుకుంది. బ్లాక్ అండ్ వైట్ కలర్ ఫొటోస్ ను షేర్ చేసింది. ఇందులో ఈషా బ్లాక్ డ్రెస్ లో కనువిందు చేసింది. క్లీవేజ్ షో ట్రీట్ ఇచ్చింది. ఉప్పొంగే ఎద అందాలను చూపిస్తూ యూత్ కు ఈ చలికాలంలో వేడి పుట్టించింది. వారి హృదయాలను పిండేసింది. ఇక ఈ ఫొటోస్ కు స్టార్ డస్ట్ నైట్స్ అంటూ క్యాప్షన్ జొడించింది. ఇంకా ఆ నడుము సొగసు చూపిస్తున్న విధానం మైండ్ బ్లోయింగ్. అలా తన క్లీవేజ్ అందాలతో కుర్రకారుని మరోసారి కట్టిపడేసింది. ఇక ఇది చూసిన నెటిజన్స్ ఆగుతారా... ఆమె కామెంట్ బాక్స్ లో ఫైర్ గుర్తులతో నింపేశారు. కొంత మంది హార్ట్ ల వర్షం కురిపించారు. ఇక మరికొంత మంది సూపర్ గా సెక్సీగా ఉన్నారు అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఇక ఈ ముద్దుగుమ్మ కెరియర్ విషయానికొస్తే.. మోడల్ గా స్టార్ట్ చేసి ప్రస్తుతం బాలీవుడ్ హీరోయిన్ గా కెరీర్లో రాణించడానికి ప్రయత్నాలు చేస్తుంది. అయితే ప్రస్తుతం సరైన సినిమాలు లేక ఒకటి రెండు చిత్రాల్లో నటిస్తోందిగానీ.. గతంలో వరుస హిందీ చిత్రాల్లో నటించి కుర్రకారును తనవైపు తిప్పుకుంది. సినిమాలే కాకుండా ఈషా టీవీషోల్లోనూ పాల్గొంటుంది. అలాగే వెబ్ సిరీస్ లలోనూ నటిస్తోంది. 2020 రిజెక్ట్ ఎక్స్ వెబ్ సీరిస్ లోకి అడుగుపెట్టింది.

# వారం గ్యాప్‌లో ఆమె జాతకం తేలిపోనుంది!

టాలీవుడ్‌లో సుధీర్ బాబుతో కలిసి 'ఎస్ఎంఎస్' సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా. టాలీవుడ్‌లో సుధీర్ బాబుతో కలిసి 'ఎస్ఎంఎస్' సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా. తక్కువ సమయంలోనే తెలుగు, తమిళ్, కన్నడంలో ఎక్కువ సినిమాలు చేసిన ముద్దుగుమ్మగా నిలిచింది. రెజీనా టాలీవుడ్‌లో ఒకానొక సమయంలో యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలిచింది. పలువురు టాలీవుడ్ యంగ్ స్టార్ హీరోలతో సినిమాల్లో నటించింది. కానీ స్టార్ హీరోలతో కలిసి నటించే అవకాశం ఈ అమ్మడికి దక్కలేదు. దాంతో స్టార్ హీరోయిన్ ఇమేజ్ సొంతం చేసుకోకుండానే టాలీవుడ్‌లో మీడియం రేంజ్ హీరోయిన్‌గా నిలిచింది. స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు దక్కకున్నా వచ్చిన ఆఫర్లను సద్వినియోగం చేసుకుంటూ కెరీర్‌లో ముందుకు సాగుతుంది. 100కోట్ల డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్? ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు 20 ఏళ్లు అవుతుంది. రెజీనా రెండు మూడు హిందీ సినిమాలు చేసినప్పటికీ పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. సౌత్ సినిమాల్లో



ఇప్పటికే ఒక స్థాయిలో గుర్తింపు ఉన్న ఈ అమ్మడు బాలీవుడ్‌లో మరోసారి గుర్తింపు కోసం ప్రయత్నాలు చేస్తుంది. రెజీనా త్వరలో రెండు హిందీ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలీవుడ్ సీనియర్ స్టార్ నటుడు సన్నీ డియోల్ నటించిన 'జాట్' సినిమా విడుదలకు సిద్ధం అయింది. ఆ సినిమాలో రెజీనా కీలక పాత్రలో కనిపించబోతుంది. ఏప్రిల్ 24న జాట్ సినిమా బాలీవుడ్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో రెజీనా ఆసక్తిగా ఎదురు చూస్తోంది. పాసయినట్లేనా.. జాట్ సినిమాతో పాటు రెజీనా హిందీలో మరో పెద్ద హీరోతో కలిసి నటించింది. సూపర్ హిట్ అయిన కేసరి సినిమా ఫ్రాంచైజీలో రాబోతున్న అక్షయ్ కుమార్ 'కేసరి చాప్టర్ 2' సినిమాలో రెజీనా నటించిందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు చిత్ర యూనిట్ సభ్యులు ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు. కానీ రెజీనా పాత్రను సస్పెన్స్‌గా ఉంచుతున్నారని తెలుస్తోంది. స్వతంత్ర్య ఉద్యమ సమయంలో జరిగిన జలియన్ వాలాబాగ్ ఊచకోత బాధితుల కోసం పోరాడిన న్యాయవాది, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సి శంకరన్ నాయర్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమాను రూపొందించారు. సి శంకరన్ నాయర్ భార్య పాత్రలో రెజీనా కనిపించబోతుంది అనే వార్తలు వచ్చాయి. కేసరి 2 సినిమాను ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు జరిగాయి.

# 100కోట్ల డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్?

సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. అట్లీ దర్శకత్వం వహించిన తమిళ బ్లాక్‌బస్టర్ 'తెరి' ఆధారంగా తెరకెక్కించిన హిందీ చిత్రం బేబీ జాన్. అయితే ఈ సినిమా ద్వారా ఆమె హిందీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఇందులో ఆమెకు వన్ ఆఫ్ ది లీడ్ పాత్రే అయినా, సినిమా ఫెయిల్యూర్‌తో పాటు ఆమె నటన కూడా విమర్శలు ఎదుర్కొంది. వరుణ్ ధవన్, జాకీ ష్రాఫ్ లాంటి స్టార్‌లతో కూడిన భారీ బడ్జెట్ మూవీ అయినా, కేవలం రూ. 39. 28 కోట్లే వసూలు చేయడం అందరికి షాక్ ఇచ్చింది. ఇక దాదాపు రూ.160 కోట్ల బడ్జెట్ ఉన్న ఈ చిత్రానికి భయంకరమైన లాస్ కలిగించింది. ముఖ్యంగా కీర్తి సురేష్ పోషించిన డాక్టర్ మీర వర్మ పాత్ర ప్రేక్షకులలో ఎమోషనల్ కనెక్షన్ రాకపోవడం గమనార్హం. ఆమె నటనపై కూడా విమర్శలు వచ్చాయి. మహానటితో మెప్పించిన ఆమె ఈ సినిమాలో మెరుగ్గా కనిపించలేదన్న అభిప్రాయం స్పష్టంగా వ్యక్తమైంది.



# అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# తమిళ్ పీరియాడిక్ డ్రామాలో మృణాల్ కు క్రేజీ ఆఫర్!



దుల్కర్ సల్మాన్ తో హను రాఘవపూడి తెరకెక్కించిన ఎపిక్ లవ్ స్టోరీ 'సీతారామం'. 'యుద్ధం తో రాసిన ప్రేమకథ' అనే క్యాప్షన్ తో విడుదలైన ఈ మూవీ సంచలన విజయాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా విమర్శకుల ప్రశంసల్ని సైతం సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబట్టింది. ఈ మూవీతో టాలీవుడ్ కు పరిచయమైన బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ సీత పాత్రలో ఒదిగిపోయి నటించిన తీరు ప్రతీ ఒక్కరి హృదయాన్ని స్పృశించింది. దీంతో టాలీవుడ్ ప్రేక్షకుల హృదయాల్లో మృణాల్ సీతగా మారిపోయింది. ఈ మూవీ తరువాత భారీ క్రేజ్ ని దక్కించుకున్న మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా కొత్త దర్శకుడు తెరకెక్కిస్తున్న మూవీలో నటిస్తోంది. సెలెక్టీవ్ గా సినిమాలు చేస్తూ తన ప్రత్యేకతని చాటుకుంటున్న ఈ మరాఠీ సోయగం తాజాగా తమిళంలో తెరకెక్కుతున్న క్రేజీ పాన్ ఇండియా మూవీలో నటించే అవకాశాన్ని దక్కించుకున్నట్టుగా తెలుస్తోంది. టీవీ సీరియల్స్ తో నటిగా కెరీర్ ప్రారంభించిన మృణాల్ హీరోయిన్ గా భిన్నమైన పాత్రల్లో మాత్రమే నటించాలని కోరుకుంటోందట. అందులో భాగంగానే విభిన్నమైన పాత్రలకు కథలకు మాత్రమే గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్టుగా తెలుస్తోంది. ఇందులో భాగంగానే తమిళ హీరో సూర్యతో 'సిరుతై' శివ కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో పీరియాడిక్ నేపథ్యంలో తెరకెక్కిస్తున్న మూవీకి మృణాల్ ఠాకూర్ తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. స్టూడియో గ్రీన్ యువీ క్రియేషన్స్ బ్యానర్ పై కె.ఇ. జ్ఞానవేల్ రాజా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్న ఈ మూవీలో హీరోయిన్ గా బాలీవుడ్ బ్యూటీ దిషా పటాని నటిస్తోంది. అయితే మరో కీలక పాత్రలో మృణాల్ ఠాకూర్ ని ఎంపిక చేసుకున్నారట. ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ లకు సంబంధంచిన కీలక ఘట్టాల్లో మృణాల్ కీలకంగా కనిపించనుందని తెలుస్తోంది. రీసెంట్ గా దర్శకుడు శివ చెప్పిన స్టోరీ నచ్చడంతో మృణాల్ ఈ ప్రాజెక్ట్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. ఫిబ్రవరి నుంచి ప్రారంభం కానున్న కొత్త షెడ్యూల్ లో మృణాల్ సెట్ లోకి ఎంటర్ కానున్నట్టుగా తెలిసింది. దేవి శ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి వెట్రి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. హీరో సూర్య ఈ మూవీలో విభిన్నమైన గెటప్ లలో కనిపించి అబ్బుర పరచనున్నాడని తెలిసింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- sigidiamruth404@gmail.com